# అశోక బిజినెస్ స్కూల్లో కొత్త బ్యాచ్‌కు స్వాగతం




హైదరాబాద్,జూలై 19 (వుదయం ప్రతినిధి)అశోక స్కూల్ ఆఫ్ బిజినెస్ క్యాంపస్‌లో ఓరియంటేషన్ ప్రోగ్రామ్ అత్యంత సందడిగా జరిగింది. పీజీడీఎం 2025-27 బ్యాచ్‌కు స్వాగతం పలుకుతూ ఈ కార్యక్రమం సాగింది. అశోక స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ వై లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆసక్తి, నైతికత, అభ్యాసం వంటి గుణాలను అలవర్చుకోవాలని విద్యార్థులను కోరారు. 'ఒక దిశానిర్దేశం లేని నౌకను ఊహించుకోండి, అది ముందుకు వెళ్తుంది, కానీ గమ్యం చేరదు. లక్ష్యం లేకుండా చదివిన విద్య కూడా అంతే' అని చెప్పారు. ఆశోక్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో కేవలం కార్పొరేట్ ఎగ్జిక్యూటివులను తయారు చేయమని, సామాజిక బాధ్యత కలిగిన నాయకులను తీర్చిదిద్దుతామని తెలిపారు. మన జీవితంలో మంచి అలవాట్లను భాగం చేసుకోవాలని కోరారు. రక్తదానం చేయడం, వృక్షాలు నాటడం, వాటిని పరిరక్షించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పుట్టిన రోజులను దారిద్ర రేఖకు దిగువన ఉన్న పిల్లలతో జరుపుకోవడం చేయాలన్నారు. సంఘం, పాఠశాల, రాష్ట్రం, దేశం పట్ల తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని పేర్కొన్నారు. ముఖ్య అతిథి వాణి రాయ్ కే మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో మారుతున్న ధోరణులు, నిరంతర అభివృద్ధి వంటి అంశాలపై మాట్లాడారు. ఇవే ఆధునిక వృత్తి ప్రపంచంలో విజయం సాధించడానికి ఉత్ప్రేరకాలుగా నిలుస్తాయన్నారు. కార్యదర్శి అర్జున్ నౌముల మాట్లాడుతూ సాధారణంగా ఆలోచించవద్దన్నారు. సవాళ్లను స్వీకరించాలన్నారు. ఈ క్యాంపస్‌లో గడిపే సమయంలో వృత్తి జీవితానికి పునాది వేసుకోవాలన్నారు. అశోక్ స్కూల్ ఆఫ్ బిజినెస్ పూర్వ విద్యార్థి ఈవై జీడీఎస్ అడ్వాన్స్‌డ్ అనలిస్ట్ అంజనా మాగిశెట్టి మాట్లాడుతూ ఏదైనా సాధించాలంటే ఎంతో ఓర్పు, సహనం కావాలన్నారు. అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ధైర్యంతో ముందడుగు వేయాలన్నారు. అశోక్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వివిధ సంస్థలతో వ్యూహాత్మక ఒప్పందాలు చేసుకుంది. అవగాహన ఒప్పందాలు చేసుకున్న సంస్థలు డిప్లమేటిక్ క్లబ్, మీస్కూల్, త్రిగునిటా ఎడ్టెక్, ఏఐఈఎస్ఈసీ ఉన్నాయి. ఇవి విద్యార్థులకు సాంస్కృతిక మార్పిడి, ప్రయోగాత్మక స్టార్టప్ అనుభవం, సృజనాత్మక వృత్తి మార్గాల తలుపులు తెరవనున్నాయి. ఈ సందర్భంగా అశోక్ స్కూల్ ఆఫ్ బిజినెస్ అకడమిక్ హ్యాండ్‌బుక్, అరోహన్ 2025 పేరుతో 30 రోజుల ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. ఏ-హబ్ యాక్టివిటీలను డాక్టర్ సబిత (సీఐఓ) పరిచయం చేశారు. టీమ్ పరిచయాన్ని డీన్ డాక్టర్ స్వాతి చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అశోక్ నౌముల తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్ కొరకు కోటి తంటాలు.

-నిద్రావస్తలో కరెంటు డిపార్ట్మెంట్
-గతంలో గ్రీవెన్స్ డే లో దరఖాస్తు చేసినా స్పందించని అధికారులు.
-గతిలేక మీరైనా స్పందించాలని లిఎస్,ఇ కి వినతిలి
-తక్షణమే స్పందించకపోతే కేశవాపురం గ్రామ రైతుల పక్షాన రోడ్డు పై బైటాయించి ధర్నాకి దిగుతాం.
-కోలేటి నాగేశ్వరరావు, కమ్మ కోమటి నాగేశ్వరరావు డిమాండ్.

జూలై 19 (వుదయం ప్రతినిది): తిరుమలాయపాలెం మండలం కేశవపురం గ్రామంలో సీతారామ కెనాల్ నిర్మాణ సందర్భంగా అక్కడ ఉన్నటువంటి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ని వేరే చోట మార్చి కొంతకాలం రైతులకు కరెంట్ అందించిన అధికారులు. ఇప్పుడు అక్కడున్నటువంటి ట్రాన్స్ఫార్మర్ ని తొలగించడం తో కేశపురం రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం కొరకు రైతుల బావి మోటార్ల ద్వారా నీరందించేందుకు కరెంటు లేక ఇబ్బంకి గురి అవుతున్నామని కేశవపురం గ్రామానికి చెందిన రైతులు అందరూ కలిసి ఖమ్మం సూపర్డెంట్ ఇంజనీర్ (ఎస్ ఇ)కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఆ రైతులతో పాటుగా అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు. ఏఐయుకేఎస్ రాష్ట్ర నాయకులు కమ్మకోమటి. నాగేశ్వరరావు కేశవపురం రైతులతో విద్యుత్ ఎస్, ఇ ని కలిసి అక్కడ గతంలో ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ ని కెనాల్ కు రెండు వైపులా ఏర్పాటు చేసి కేనల్ కాంట్రాక్టు పని అయిపోగానే ట్రాన్స్ఫార్మర్ తీసుక పోవడం వల్ల ఈ వర్షాకాలం సీజన్లో రైతులు పంట పొలాలల్లో వ్యవసాయ పనులు చేసుకోలేని పరిస్థితి. లేనందున తక్షణమే ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఎస్, ఇ ని కోరారు. ఎస్.ఇ స్పందించి సీతారామ ప్రాజెక్టు కాంట్రాక్టర్ తో మాట్లాడి వెంటనే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో తిరుమలయపాలెం తాసిల్దార్. ఎంపీడీవోలకు. విద్యుత్ ఏఈ ల కు ఫిర్యాదు చేయడం జరిగినది . అయినా వారు స్పందించకపోవడంతో పై అధికారుల దృష్టికి పోయేదాకా



విద్యుత్ శాఖ అధికారులు రైతుల పట్ల నిర్లక్ష్యం వహించడం సరైనది కాదని కోలేటి నాగేశ్వరరావు. కమ్మ కోమటి నాగేశ్వరరావు అన్నారు. ఇకనైనా ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులు తక్షణమే స్పందించి కేశవాపురం గ్రామ రైతులకు కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి వారి యొక్క వ్యవసాయ పనులకు సకాలంలో కరెంటును అందించాలని లేనియెడల అఖిలభారత రైతు ఐక్య సంఘం తరఫున రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగుతామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దొడ్డ వెంకన్న. మండవ వెంకటేశ్వర్లు. దొడ్డ రామయ్య. మరియమ్మ. వెంకటేశ్వర్లు. ఎం ఉపేందర్. దొడ్డ కోటయ్య. ఉప్పలమ్మ. రామచంద్రయ్య తదితరులు.పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసాలను ఎండగడుదాం.

-గులాబీ జెండా ఎగరేద్దాం.
-చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే పరకాల.



పరకాల జులై 19 (వుదయం ప్రతినిధి): వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు.శనివారం ఆత్మకూర్ మండలం ఆగ్రంపాడ్ గ్రామ శివారులోని జీఆర్ఎస్ గార్డెన్స్ లో ఆత్మకూరు మరియు దామెర మండలాల ముఖ్యకార్యకర్తలతో నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే ఆ పార్టీకి గుణపాఠం చెబుతారని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి కార్యకర్త క సైనికుడిలా పని చేయాలని కోరారు.కాంగ్రెస్‌కు ఎన్నికల్లో అభ్యర్థులు దొరకడంలేదని,ఇతర పార్టీల నుండి అభ్యర్థుల కోసం వెతుకులాట మొదలు పెట్టారని అన్నారు.పార్టీ మారకుంటే అక్రమ కేసులు పెట్టి భయభ్రాశీ తులకు గురుచేస్తుస్తున్నారని మండిపడ్డారు.మీ అక్రమకేసులకు,బెదిరింపులకు భయపడే వారు ఎవరులేరిక్కడ అని హెచ్చరించారు. కెసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని ఇంటింటా వివరించాలని, ఇరువై నెలల పాలన లో కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. రిజర్వేషన్ల పేరిట బీసీలకు ప్రభుత్వం మోసం చేస్తున్నదని అన్నారు.పార్లమెంట్‌లో కొట్లాడాల్సింది పోయి గవర్నర్‌కు ఆర్డినెన్స్‌ను పంపి చేతులు దులుపుకొన్నదని మండిపడ్డారు.సీఎం రేవంత్ రెడ్డి కక్షసాధింపు రాజకీయాలు మానుకొని పరిపాలన మీద దృష్టి సారించాలని సూచించారు.కేసీఆర్ నాయకత్వంలో పదేళ్లు రాజకీయాలకు అతీతంగా పరిపాలన కొనసాగించారని గుర్తుచేశారు.కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం 20నెలల్లో పథకాల అమలులో విఫలమైందన్నారు.50 సార్లు డిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి ఏం సాధించారో,ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలి.రైతులకు కనీసం ఎరువులు అందివ్వలేని చేతగాని ప్రభుత్వం ఇది.వ్యవసాయ రంగాన్ని ఆగంచేసి రైతులను నిండా ముంచింది ఈ ప్రభుత్వం.దేశానికే తలమానికంగా నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారాలు చేసి వ్యవసాయానికి సాగునీరు అందివ్వలేదు.రైతు భీమ రాం.. రాం..రైతుబంధు ఎగ్గొట్టే..కల్యాణలక్ష్మి తులం బంగారం ఇవ్వళే..వరికి పంటకు బోనస్ బోగసే..మహాలక్ష్మి పథకానికి మంగళం..విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వలేదని విమర్శించారు.మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే..అప్పటివరకు కార్యకర్తలు సమన్వయంతో ఉండాలి.మీకు అండగా మీ కష్టసుఖాల్లో నేను ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు,దామెర మండలాల మాజీ ప్రజాప్రతినిధులు,బిఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాలో గత ప్రభుత్వం విఫలం

-ఇంటిగ్రేటెడ్ వెజిటెబుల్ మార్కెట్ సందర్శన
-వాటర్ ట్యాంక్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
-రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి

ధర్మపురి జులై19(వుదయం విలేకరి): గత ప్రభుత్వం తాగునీటిని సరఫరాలో విఫలం అయిందని మంత్రి అడ్లూరి.లక్ష్మణ్ పేర్కొన్నా రు.శనివారం పట్టణంలో కోట్లాది రూపాయల నిధులతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రజలకు, రైతులకు అందుబాటు లోకి రాకపోవడం బాధాకరమనీ, మార్కెట్లో షెడ్ లలో నిర్మించిన గద్దెలు ఎత్తుగా వుండడంతో అమ్మకాలు జరిపేందుకు ఇబ్బందులు పడుతున్నామని స్థానిక రైతులు,కూరగాయల వ్యాపారులు తన దృష్టికి తీసుకువచ్చారని,అట్టి సమస్యను మున్సిపల్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ల డం జరిగిందని,మున్సిపల్ శాఖ అధికారులు,స్థానిక రైతులు, కూరగాయల వ్యాపారులతో మాట్లాడి వారి సూచనలను పరిగణనలోకి తీసుకుని తగిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులుకు సూచించడం జరిగిందని,గత ప్రభుత్వ పెద్దలు తలాపున గోదావరి ఉన్న పట్టణం లో తాగునీటిని సరఫరా చేయడంలో విఫలమయ్యారని, రాబోయే రోజుల్లో పట్టణంలో శాశ్వత మంచినీటి సరఫరా చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని,అమృత్ పథకంలో భాగంగా మార్కెట్ అవరణతో పాటు,మాతశిశు హాస్పిటల్ ఆవరణలో నిర్మిస్తున్న



వాటర్ ట్యాంక్ పనుల కూడా వేగంగా కొనసాగుతున్నాయని,పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని,బోల్ చెరువుతో పాటు,అమృత్ పథకంలో భాగంగా వాటర్ ట్యాంక్ లను ఏర్పాటు చేయడం తోపాటు, అక్కపెల్లి రిజర్వాయర్ను పూర్తిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు



నిజాంసాగర్, జుల్కె 19 (వుదయం ప్రతినిధి): ఆకలితో ఉన్న ప్రతీ నిరుపేద కడుపు నింపాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. శనివారం బిచ్కుంద మండలకేంద్రంలోని మున్నూరుకాపు ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన నూతన రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడారు. కొత్త రేషన్ కార్డుల కోసం పేదవాడి పదేళ్ల ఎదురు చూపులు నేడు ప్రజా ప్రభుత్వంలో ఫలించాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5.61 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసి, 3.10 కోట్ల మందికి ఆహార భద్రత కల్పించామని, ఒక్కొక్కరికి ఆరు కేజీల ఉచిత సన్నబియ్యం అందిస్తుండడంతో పేదలందరూ కడుపు నిండా అన్నం తింటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. సన్నబియ్యం పంపిణీతో రాష్ట్రంలో రేషన్ షాపులు సరికొత్త సందడి సంతరించుకున్నాయన్నారు. ఇదీ పేదల సంక్షేమం పట్ల ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పేదల పట్ల ఎంతో చిత్తశుద్ధి ఉందన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వకపోగా, ఉన్న రేషన్ కార్డులను తొలగించడంతో పేద ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన రేషన్ కార్డులు పంపిణీ చేసి, సన్నబియ్యం అందిస్తూ ప్రజా ప్రభుత్వం పేదవాడి ఆత్మగౌరవాన్ని మరింత పెంచిందని హర్షం వ్యక్తం చేశారు. అర్హత కలిగి ఉండి ఇంకా రేషన్ కార్డులు రాని వారు ఎవరైనా ఉన్నా, రేషన్ కార్డులలో మార్పులు చేర్పులు చేసుకోవాలన్నా తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని ఇంతటితో ఆగిపోలేదని ఎమ్మెల్యే సూచించారు.

# రైల్వే మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపీ కావ్య

-నియోజకవర్గ రైల్వే సమస్యలపై కేంద్ర మంత్రికి వివరించిన ఎంపీ డా.కడియం కావ్య
-ఎంపీ డా.కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి

హనుమకొండ, జూలై 19(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణలోని కీలకమైన జంక్షన్ అయిన కాజీపేటలో రైల్వే కనెక్టివిటీ మరియు సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు కాజీపేట డివిజన్ మరియు రైల్వే తయారీ యూనిట్ పనులు వేగవంతం చేయాలని రైల్వే మంత్రిని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. శనివారం కాజీపేట జంక్షన్‌లో రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అధికారికంగా కలిశారు. నియోజకవర్గ పరిధిలోని రైల్వే సంబంధిత సమస్యలను పరిష్కరించాలని కోరారు. పార్లమెంట్ నియోజకవర్గం లోని ప్రయాణికులకు రైల్వే మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు రైల్వే సమస్యలను పరిష్కరించడానికి త్వరిత చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రికి ఎంపీ సవివరంగా వినతి పత్రం అందజేశారు. ప్రధానంగాకొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు, మల్టీమోడల్ కనెక్టివిటీ ఇనిషియేటివ్ కింద కాజీపేట రైల్వే స్టేషన్ దగ్గర బస్టాండ్ నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. నష్కల్ నుండి హసన్‌పర్తికి మరియు నష్కల్ నుండి చింతల్ పల్లికి ప్రత్యామ్నాయ రైల్వే బైపాస్ ప్రతిపాదనలను పునఃపరిశీలించాలని అభ్యర్థించారు. అంతే కాకుండా కాజీపేటలోని రైల్వే తయారీ యూనిట్ ను త్వరగా పూర్తి చేయాలని మరియు భూమి కోల్పోయిన వారికి మరియు స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధిలో ప్రాధాన్యత ఇవ్వాలని రైల్వే మంత్రిని ఎంపీ కోరారు. వరంగల్ మరియు హైదరాబాద్ మధ్య పుష్-పుల్ లోకల్ రైలును ప్రారంభించాలని మరియు రైలు నంబర్ 11303/11304 ను పునరుద్ధరించాలని, జనరల్ కోచ్‌లను పెంచాలని, కాజీపేట టౌన్ స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేయడం ద్వారా కాజీపేటలో అధికారిక స్టాప్‌ను అందించాలని ఎంపీ అభ్యర్థించారు. ఖిలా



వరంగల్ లెవల్ క్రాసింగ్ 63%బూ% వద్ద రోడ్ అండర్ బ్రిడ్జి నుండి రోడ్ ఓవర్ బ్రిడ్జిని 350 మీటర్ల దూరంలో నిర్మించాలని ఆయా ప్రతిపాదనలను పునఃపరిశీలించాలని కోరారు. భూపాలపల్లిలో కొత్త రైల్వే స్టేషన్ మరియు వరంగల్, కాజీపేట, మరియు జమ్మికుంట లకు అనుసంధానించే రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని ఎంపీ కోరారు. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారి వినతి పట్ల కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ స్థానికులంగా స్పందించారు. త్వరలోనే సమస్యల పరిష్కరానికి కృషి చేస్తామని వెల్లడించారు.

# స్మశాన వాటిక స్థలాన్ని రాకపోకల ఇబ్బందులను పరిశీలన.

-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



మెట్ పల్లి జూలై 19 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణానికి చెందిన పూసల కులస్తుల విన్నపాన్ని పరిశీలించి శనివారం ఉదయం 11 వ వార్డులో గల పూసల కులస్తుల స్మశాన వాటిక స్థలాన్ని రాకపోకలకు గల ఇబ్బందులను స్వయంగా పరిశీలించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం మున్సిపల్ కమిషనర్ డీలను వాటిక స్థలాన్ని రాకపోకలు గల ఇబ్బందులను పరిశీలించి తగు చర్యలు తీసుకొని స్మశాన వాటికకు రోడ్డు నిర్మాణం చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి 11వ వార్డు ఇంచార్జ్ కొమిరెడ్డి లింగారెడ్డి కుస్తాపూర్ సర్పంచ్ రాజేందర్ మాజీ ఎంపీటీసీ సుంకేట ఆనంద్ పూసల సంఘం సభ్యులు సుమారు 70 మంది తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీల నిర్వహణ

జయశంకర్ భూపాలపల్లి జులై 19(వుదయం ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థులకు విచ్ పోటీల నిర్వహణ కార్యక్రమం ఉపాధ్యాయులు నిర్వహించారు శనివారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల విద్యా ప్రణాళికను అనుసరించి సహ పాఠ్యాంశాల కార్యక్రమాలలో భాగంగా క్విజ్ పోటీలను నిర్వహించారు.ఈ క్విజ్ పోటీల్లో పాఠశాలలోని మూడు, నాలుగు,ఐదవ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ విజ్ఞానాన్ని పెంచుకునే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, ఉపాధ్యాయులు మనోజ్ కుమార్,విజయలక్ష్మి, సాంబయ్య, నవీన, స్రవంతి, కుమారస్వామి లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# నవభారత్ హైస్కూల్ నందు అంగరంగ వైభవంగా బోనాలు సంబరాలు

అలంపూర్ జూలై 19 (వుదయం ప్రతినిధి) ఐజ మండల పరిధిలోని నవభారత్ హై స్కూల్ నందు శనివారం అంగ రంగ వైభవంగా బోనాలు సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఇందులో భాగంగా స్కూల్ కరెస్పాండెంట్, హెడ్మాస్టర్ మాట్లాడుతూ బోనాలు తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే ఒక హిందూ పండుగ. ఇది ప్రధానంగా ఆషాడ మాసంలో జరుపుకుంటారు. ఈ పండుగ లో అమ్మవారికి నైవేద్యంగా "బోనం" అనే నైవేద్యాన్ని సమర్పిస్తారు. బోనం అంటే తెలుగులో భోజనం అని అర్థం. ఈ పండుగను మహంకాళి అమ్మవారికి అంకితం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్, హెడ్మాస్టర్ డి ఛాయాదేవి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్కార్ బడి పిల్లలకు స్కూల్ బ్యాగుల పంపిణి...

**నిరంతర సేవలో దామెర జయలక్ష్మి చారిటేబుల్ ట్రస్ట్...**



జగిత్యాల జులై 19 (వుదయం ప్రతినిధి) విద్యాభివృద్ధి ప్రజా సేవే పరమావధిగా పని చేస్తున్న దామెర జయలక్ష్మి చారిటేబుల్ ట్రస్ట్ సేవలు నిరంతరం కొనసాగుతున్నాయి గత కొద్ది రోజులుగా ధర్మపురి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్యాసాదనాలా పంపిణిలో భాగంగా బుగ్గారం మండలం లోని బుగ్గారం గోపులాపూర్ వెలుగొండ మద్దునూర్ శేఖల్ల యశ్వంత్ రావు పేట సిరికొండ గ్రామాల్లోకి ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థులకు 3 వందల స్కూల్ బ్యాగ్ లను పంపిణి చేశారు అంతకముందు నేరెళ్ల తోపాటు మరికొన్ని గ్రామాల్లోని ఇదే తరహాలో ప్రభుత్వ పాఠశాల ల విద్యార్థులకు బ్యాగ్స్ అందజేశారు ఆ ట్రస్ట్ చైర్మన్ దామెర రామ సుధాకర్ రావు సారథ్యంలో సాగిన పంపిణి కార్యక్రమంలో అక్కడి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చదువుకోడానికి అవసరమైన విద్యా ఉపకరణాలు అందించడమే మా లక్ష్యమన్నారు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొని ట్రస్ట్ సభ్యులను అభినందించారు విద్యార్థులు కొత్త బ్యాగులు పొందిన ఆనందం స్పష్టంగా కనిపించిందని పలువురు పేర్కొన్నారు దామెర జయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ గతంలోనూ వివిధ సేవా కార్యక్రమాల్లో ముందుండి పాల్గొంటూ వివిధ రంగాల్లో సేవలు అందిస్తూ వస్తోందని పలువురు ప్రశంశించారు ఈ కార్యక్రమంలో మంచే రాజేష్ మేడవేని శ్రీధర్ పల్లికొండ అనిల్ పేరుక తిరుపతి కప్పల నరేష్ కప్పల మల్లేష్ చుక్క మల్లారెడ్డి బండారి సత్తయ్య చెట్ల సునీల్ అడ్డగట్ల మహేష్ ఆకుల రాజు సోమ మల్లేష్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి పంచిత మల్లేష్ మందపల్లి శ్రీనివాస్ మామిడాల నరేష్ విలాసాగరం సతీష్ గుంటి ఐలెన్ కందుకూరి లచ్చయ్య వడకాపురం సతీష్ బంద్ర శేషగిరి తోపాటు గ్రామాల్లోని పుర ప్రముఖులు పాల్గొన్నారు

# వృద్ధుల ఫిర్యాదులపై విచారణలు...



జగిత్యాల జులై 18 (వుదయం ప్రతినిధి) వయో వృద్ధులను నిరాదరిస్తున్న కుమారులపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు వివిధ గ్రామాల వృద్ధులు ఫిర్యాదులు చేశారు ఈ మేరకు ఆర్డీవో అదేశాల మేరకు శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఏఓ రవికాంత్ విచారణలు నిర్వహించారు గొల్లపల్లి మండలం వెంగళాపూర్ గ్రామానికి చెందిన సింగం లక్ష్మి అదే మండలంకు చెందిన నందిపల్లె గ్రామానికి చెందిన వుప్పాల రామవ్వ జగిత్యాల పట్టణంలోని వంజరివాడకు చెందిన తుదుగేని శారద మంచినీళ్ల బావి వాడ కు చెందిన రాయిల్ల మల్లయ్యల తదితర వివిధ మండలాల గ్రామాల ఫిర్యాదు దారుల కుమారులను కూతుర్లను కోడళ్లను అల్లుళ్ళను మనుమలను మనుమరాళ్లను విచారించారు విచారణలకు ముందుగా వృద్ధులైన తల్లిదండ్రులను పోషించకుండా నిర్లక్ష్యం చేస్తున్న వారి కుమారులకు కోడళ్లకు కూతుర్లకు అల్లుళ్ళకు 2007 సంరక్షణ చట్టం నియమావళి 2011 సెక్షన్ 24 పై సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేశారు

ఆ తల్లిదండ్రుల పక్షాన సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ వాదనలు వినిపిస్తూ వారికి వృద్ధుల సంరక్షణ చట్టం కింద న్యాయం చేయాలని కోరారు జగిత్యాల మండలం ధర్మారం గ్రామానికి చెందిన దండిగే లక్ష్మీ అనే వృద్ధ తల్లిని తండ్రి బాలమల్లు ను పోషించకుండా కొడుతూ చంపుతనని బెదిరింపులకి గురి చేస్తున్న వారి పెద్ద కొడుకు పై జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్లో సెక్షన్ 24 ప్రకారం ఎఫ్ఐఆర్ నెంబర్ 340/2024 తేదీ 29 7 2024 ద్వారా క్రిమినల్ కేసు నమోదు అయిందని అలాగే జగిత్యాల కోరుట్ల మెట్ పల్లి డివిజన్లలో కుమారులకు6 మాసాల జైలు శిక్షతో పాటు జరిమాన ఆర్డీవో లు విధించిన విషయాన్ని వివరిస్తూ హరి ఆశోక్ కుమార్ ఆ కొడుకులకు కోడళ్లకు కూతుర్లకు మనుమలకు కౌన్సిలింగ్ నిర్వహించారు విచారణకు హాజరు కాని వారిపై చట్టపర చర్యలు ఉంటాయని ఏఓ రవికాంత్ హెచ్చరించారు ఈ విచారణలో తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ వృద్ధుల సంరక్షణ విభాగం సహాయకురాలు పద్మజ తదితరులు పాల్గొన్నారు

# అంబిటస్ స్కూల్లో అంబరాన్నాంటిన బోనాల సంబరాలు...




జగిత్యాల జులై 19 (వుదయం ప్రతినిధి) అంబిటస్ స్కూల్లో చిన్నారుల వివిధ వేషధారణాలతో చేపట్టిన బోనాల పండుగ సంబరాలు అంబరాన్నాంటాయి కొందరు చిన్నారులు నెత్తిన బోనమెత్తుకొని పోతరాజుల విన్యాసాలతో హల్ చల్ పులి వేషదారణ అహుతులను ఆకట్టుకున్నాయి చిన్నారుల ప్రదర్శన అక్కడికి హాజరైన అహుతులను విశేషంగా ఆకట్టుకొంది

ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ శ్రవణ్ రెడ్డి మనోహర్ రెడ్డి ఉపాధ్యాయి నీలు పోషకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు


# యూనివర్సిటీ ఫలితాల్లో ఎన్ ఎస్ వి విజయకేతనం...




కోరుట్ల జూలై 19 (వుదయం ప్రతినిధి) శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ రెండవ నాలుగు సెమిస్టర్ ఫలితాల్లో ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ ర్యాంకులను కైవసం చేసుకున్నారు బీఎస్సీ డాటా సైన్స్ రెండవ సెమిస్టర్ చదువుతున్న పులి హర్షిని 9.39 జిపిఏతో యూనివర్సిటీ మొదటి స్థానాన్ని దండవేణి హర్షిని 9.38 జీపీఏ తో యూనివర్సిటీ రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు అలాగే సిర హర్షిత్ సాయి 9.1 జిపిఏతో బిఎస్సి ఫుడ్ సైన్స్ విభాగంలో సంద్ర సాజిత్ 9.09 జిపిఏతో మొదటి స్థానాన్ని అలాగే బీకాం విభాగంలో సిరిపురం మధుమిత 9.08 జిపిఏతో మూడవ స్థానాన్ని ఆరె భార్గవి 9.02 జిపిఏతో తుమ్మనపల్లి వైష్ణవి 8.98 జిపిఏ మామిడిపల్లి అఖిల 8.96 జిపిఏ ఎదు లాపురం శ్వేత 8.91 జిపిఎస్ సాధించారు కేవలం యూనివర్సిటీ ర్యాంకులే కాకుండా ఓవరాల్ గా కళాశాల 66% ఉత్తీర్ణత సాధించింది యూనివర్సిటీలోనే అత్యధిక ఉత్తీర్ణత సాధన సాధించిన కళాశాలగా ఎన్ఎస్వి డిగ్రీ కళాశాల మొదటి స్థానంలో నిలిచింది ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్ ప్రిన్సిపాల్ గోపు మునిందర్ రెడ్డి అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు

# కేర్ హాస్పటల్లో అత్యంత అధునాతన ఏఐ ఆధారిత రోబోటిక్ సర్జరీ సిస్టం ప్రారంభం





శేర్లింగంపల్లి ,జూలై 19(వుదయం ప్రతినిధి): గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల కేర్ ఆస్పటల్ నందు నూతనంగా ఏర్పాటుచేసిన స్ట్రైకర్స్ మాకు రోబోటిక్ సిస్టం ను క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా తో కలిసి స్థానిక శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా వైద్యశాస్త్రంలో పెను మార్పులు వచ్చాయని దానికనుగుణంగా పెరుగుతున్న మోచిప్పల శాస్త్ర చికిత్స విధానం కూడా పెను మార్పులు చోటుచేసుకున్నాయని ఆయన అన్నారు. కొంత వయసు మీద పడి మగవారు మరియు ఆడవారిలో ఈమె చిప్పల అరుగుదలతో ఈ మోచిప్పల మార్పిడి జరుగుతోందని ఈనాటి వైద్యం లో ఈ శాస్త్ర చికిత్స కీలకంగా మారిందని ఆయన అన్నారు. భారతదేశంలోని అత్యంత అనునాతన ఏఐ ఆధారిత రోబోటిక్ సర్జరీ సిస్టమును కేర్ ఆస్పటల్ హైటెక్ సిటీ నందు ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ రోబోటిక్ సిస్టం ఆర్థోపెటిక్ శాస్త్ర చికిత్స విధానంలో ఒక గొప్ప ముందడుగు అని ఆయన అన్నారు. రోగికి ఎటువంటి బాధ లేకుండా అతి శీఘ్రంగా ఈ శాస్త్ర చికిత్స ప్రక్రియ పూర్తి చేయవచ్చని, కేవలం 24 గంటలలో రోగిని ఇంటికి పంపించేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. రోగికి అనుగుణంగా ఏఐ ఆధారంగా 3డి సిటీ స్కాన్ ను ఉపయోగించి శస్త్ర చికిత్స ప్రణాళిక తయారు చేయబడుతుందని ఆయన తెలిపారు. అచ్చా ఆధునిక పరికరంతో తుంటి ఎముక మరియు బోన్స్ జాయింట్ల శస్త్ర చికిత్సలు అతి సునాయాసంగా ఈ అత్యాధునిక పరికరంతో ఇటువంటి ప్రమాదం లేకుండా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ మాట్లాడుతూ అత్యాధునికమైన రోబోటిక్ సిస్టం ద్వారా ఎటువంటి బాధ లేకుండా రోగికి వైద్య సహాయం అందించటం చాలా సంతోషించదగ్గ విషయమని ఆయన అన్నారు. మారుతున్న కాలానుగుణంగా వైద్యశాస్త్రంలో వచ్చిన మార్పులకు ఇది ఒక ఉదాహరణ అని, వైద్యులు ఎంతో శ్రద్ధతో రోగులకు సేవలు అందిస్తున్నారని ఆయన అన్నారు. మనం తీసుకునే ఆహారాలలో పోషకాలు లేని కారణంగా ఎముకలలో బలం తగ్గి మోచిప్పలు అరగదల ప్రారంభమైందని దీన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ మంచి ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన సూచించారు. వయసు మీద పడిన పెద్దవారికి ఈ మోచిప్పల అరుగుదల ఎక్కువగా కనిపిస్తోందని ఈ అత్యాధునిక వైద్య సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కేర్ ఆస్పటల్స్ గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ నిఖిల్ మాధుర్ ,గ్రూప్ చీఫ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ సెలబ్ డాంగ్, ప్రముఖ ఆర్థోపెటిక్ సర్జన్ డాక్టర్ అశోక రాజు గొట్టుముక్కల ,డాక్టర్ వాసుదేవ జువ్వాడి ,డాక్టర్ జగన్మోహన్ రెడ్డి ,డాక్టర్ శరత్ బాబు ,ఇతర సీనియర్ డాక్టర్లు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# 200 గ్రాముల నిషేదిత గంజాయి పట్టివేత ఒక సెల్ఫోన్ స్వాధీనం...

**ఒక వ్యక్తి అరెస్టు మరో వ్యక్తి పరారీలో...**
**అరెస్ట్ అయిన వ్యక్తిని రిమాండ్ కు తరలింపు...**
**సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి**

కోరుట్ల జూలై 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులు నాందేడ్ నుండి నిషేధిత గంజాయి తీసుకొని వచ్చి కోరుట్లలో అమ్ముతుండగా శనివారం ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 200 గ్రాముల గంజాయి ఒక సెల్ ఫోను స్వాధీన పరుచుకొని రిమాండ్కు తరలించడం అయినదని సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి తెలిపారు మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు


# డిగ్రీ ఫలితాలలో రామకృష్ణ విద్యార్థుల విజయకేతనం...




కోరుట్ల జూలై 19 (వుదయం ప్రతినిధి) శుక్రవారం సాయంత్రం ప్రకటించిన శాతవాహన యూనివర్సిటీ డిగ్రీ రెండవ నాలుగవ ఆరవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కోరుట్ల రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు బాలే దివ్య బీ జెడ్ సి లో 9.31జిపిఏ గెల్లే కావ్య బీకాం లో 9.15 జిపిఏ రాచర్ల శైలజ బీ జెడ్ సి లో 9.15 జిపిఏ గొల్లపల్లి భావన బి జెడ్ సి లో 9.06 జిపిఏ అసిమా నిషాత్ బీ జెడ్ సి లో 9.02 జిపిఏ చేపూరి శ్రీవల్లి ఎం ఎస్ టి డి ఎస్ లో 8.99 జిపిఏ రాజ్ పురోహిత్ నికిత బీకాం లో 8.9 జిపిఏ చెన్నూరి కృష్ణవేణి బి జెడ్ సి లో 8.9 జిపిఏ కూన పెల్లి మౌనిక ఎంపీసీఎస్ లో 8.89 జిపిఏ అతికేం విష్ణువర్ధన్ బీ జెడ్ సి లో 8.69 జిపిఏ ఎనుగందుల వైష్ణవి బీబీఏలో 8.68 జిపిఏ చొక్కల స్నేహిత బీకాంలో 8.68జిపిఏ కల్లెడ అఖిల ఎంపీసీఎస్ లో 8.61 జిపిఏ తోట రచన ఎంపీసీఎస్ లో 8.54 జీపీఏ బాద నవీన బీకాం లో 8.54 జిపిఏ సాధించి యూనివర్సిటీలోనే అత్యుత్తమ స్థానంలో నిలిచారు

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ డైరెక్టర్ గాడి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్ ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్ అధ్యాపక బృందం అభినందించారు

# ఎల్ఓసి మంజూరు పట్ల కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు...



కోరుట్ల జూలై 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన గోడికే రాజు కుమారుడు హర్షవర్ధన్ ఇటీవల అనారోగ్యానికి గురవ్వగా చికిత్స కోసం 4 లక్షల 50 వేల రూపాయలు అవసరమవుతాయని వైద్యులు చెప్పారు ఇట్టి విషయం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కు కుటుంబ సభ్యులు తెలుపగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను సంప్రదించడంతో హర్షవర్ధన్ వైద్య చికిత్స కోసం రాష్ట్ర ప్రభుత్వ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 4 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించారు ఈసందర్భంగా కుటుంబ సభ్యులు ఆపదలో తమను ఆదుకున్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు లకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

# కాంగ్రెస్ మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు బొడిగె బిక్షపతి నీ పరామర్శించిన

## రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై 19వుదయం ప్రతినిధి): మూటకొండూరు మండలం ముత్తిరెడ్డి గూడెం గ్రామం మూటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు బోడిగే బిక్షపతి గౌడ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి తనని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇక ముందు ఆరోగ్యపరంగా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నూనెమూతల సంతోష్, సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి, ఓర్సు యాదగిరి, పంతుల భూపాల్, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రాజబోయిన రంజిత్, యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ఏకు సంతోష్ రెడ్డి, కళ్ళెం నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సత్యనారాయణ ను పరామర్శించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జువ్వాడి నర్సింగరావు





మెట్ పల్లి జూలై 19 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రాణవేణి సత్యనారాయణ అనారోగ్య సమస్యతో బాధపడుతుండగా మెట్పల్లి పట్టణంలో గల వారి స్వగృహంలో ఆయనను పరామర్శించిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇట్టి పరామర్శలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీవో సురేష్ రెడ్డి



సూర్యాపేట జూలై 19(వుదయం) సూర్యాపేట జిల్లా రవాణా అధికారిగా పనిచేస్తున్న సురేష్ రెడ్డి డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ గా పదోన్నతి పై హనుమకొండ కు వెళ్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ తెజస్ నందలాల్ పవార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సురేష్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి



వలిగొండ జూలై 19వుదయం ప్రతినిధి): మొక్కలు నాటితే జీవకోటి మనుగడకు జీవన ఆధారం,పర్యావరణం కాపాడిన వాళ్ళమవుతామని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ బాలరాజు అన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రతినెల నిర్వహించే స్మార్ట్ లీవింగ్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం జరిగిన గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులచే మొక్కలు నాటించి వాటి యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బాలరాజు మాట్లాడుతూ... మొక్కలు పర్యావరణానికి ప్రాణ రక్షకావాలని మానవుని మనుగడకు అవి జీవన ఆధారాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏజీఎం రహిమాన్, ఏవో పి. మైసయ్య , డీన్ మహేష్, ప్రైమరీ ఇంచార్జ్ నీరజ, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ జ్యోతి, అకౌంటెంట్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యుల పరామర్శ...

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**





మెట్ పల్లి జూలై 19 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మండలం వెంపేట గ్రామానికి చెందిన పట్కూరి రాజారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో కలిసి శనివారం పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇట్టి పరామర్శలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఐజేయు మహాసభను జయప్రదం చేయండి

ఖాదర్ బాబా



సత్తుపల్లి జూలై 19 (వుదయం ప్రతినిధి) ఈనెల 24న వైరా మండల కేంద్రంలోని శబరి గార్డెన్స్ లో సాగే టి యు డబ్ల్యూ జే ( ఐజేయు ) జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె ఖాదర్ బాబా కోరారు.. శనివారం కల్లూరు మార్కెట్ కమిటీ ఆవరణలో నిర్వహించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.. కార్యక్రమానికి ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు విరహతలీ, ప్రధాన కార్యదర్శి కే,రామనారాయణతో సహా పలువురు మంత్రులు పాల్గొన్నట్లుగా తెలిపారు.. జర్నలిస్టుల సంక్షేమాన్ని కోరుతూ పలు తీర్మానాలు ప్రవేశపెట్టే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.. కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా బాధ్యులు పాల్గొన్నారు.

# గాయపడిన దయా ప్రసాద్ కు పరామర్శ

పిసిసి ప్రధాన కార్యదర్శి ఈవి శ్రీనివాస్



హనుమకొండ, జూలై 19(వుదయం జిల్లా ప్రతినిధి) : యువజన కాంగ్రెస్ నాయకుడు, సోదరుడు ఏనుగుల దయాప్రసాద్ పెద్ద ప్రమాదంలో గాయపడి హనుమకొండ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిన వెంటనే పిసిసి ప్రధాన కార్యదర్శి ఇవి శ్రీనివాస్ పరామర్శించారు. సందర్భంగా దయాప్రసాద్ ను పరామర్శించి, డాక్టర్ను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.

# మెనూ పాటించేలా చర్యలు తీసుకోవాలి

బెల్లంపల్లి, జులై19 (వుదయం ప్రతినిధి) మెనూ ప్రకారం ఆహారం ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రేచిని గ్రామానికి చెందిన చామంతుల మధుకర్ ఎంఈవో మల్లేశం కు శనివారం పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాండూరు మండలం రేచిని జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందడం లేదని రోజు పప్పుతో భోజనం అందిస్తున్నారని ఆరోపించారు. మెనూ ప్రకారం అలుగడ్డ, వంకాయ, టమాటా చారు, చట్నీ లాంటివి నాణ్యమైన భోజనం అందించడం లేదని అన్నారు. మెనూ పాటించకున్న ప్రధానోపాధ్యాయులు పట్టించుకోకువడం లేదని విమర్శించారు. అధికారులు పాఠశాలను తనిఖీ చేసిమెనూ సక్రమంగా అ మలయ్యేట్లు చేయాలని డిమాండ్ చేశారు

ఈ విషయంపై ఎంఈవో మల్లేషం ను వుదయం ప్రతినిధి వివరణ కోరగా ఈ ఘటనపై విచారణ జరిపించి మెనూ పాటించని సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య



నర్సంపేట జూలై 19(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని వరమ్మ తోటలో శనివారం ఉదయం వరమ్మ తోట లోని బావి లో మొలుగురి.భాగ్యమ్మ 65 సంవత్సరాలు భర్త రాజమౌళి మేదర కులం వల్లబ్ నగర్ కు చెందిన భాగ్యమ్మ తన అనారోగ్యం కారణంగా జీవితంపై విరక్తి చెంది వరమ్మ తోటలోని బావిలో దూకి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని నర్సంపేట పోలీసులు తెలియజేశారు. తన కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని సిఐ రఘుపతి రెడ్డి తెలియజేశారు.

# ఎమ్మెల్యేను కలిసిన బిచ్కుంద సీఐ



పిట్లం, జూలై 19(వుదయం ప్రతినిధి): బిచ్కుంద నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్గా రవికుమార్ భాద్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన శనివారం జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.

# అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల గోరెంటాకు సంబురాలు



ధర్మపురి జులై 19(వుదయం విలేకరి):ధర్మపురి పట్టణంలోని అంగన్వాడి కేంద్రంలో శనివారం ఆషాడ మాసం పురస్కరించుకుని చిన్నారులకు గోరెంటాకు సంబురాలు నిర్వహించారు. చిన్నారుల చేతులకు టీచర్స్ గోరెంటాకు పెట్టారు.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మాధవి లత గోరెంటాకు పెట్టుకుంటే కలిగే ప్రయోజనాలను చిన్నారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు కనకధార, సరిత,మహిళలు పాల్గొన్నారు.

# మందాపూర్ లో స్వచ్ఛ సర్వేక్షన్









అందోల్ ,జూలై 19(వుదయం ప్రతినిధి): మెదక్ జిల్లా అల్లాదుర్గ్ మండలంలోని మందాపూర్ గ్రామ పంచాయతీ లో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ సర్వే 2025లో భాగంగా కేంద్ర బృంద%శీ% టీం సభ్యులు సుమలత గ్రామాల స్వచ్ఛత స్థాయిని అంచనా వేయడానికి పరిమాణాత్మక మరియు గుణాత్మక అనే పారిశుద్ధ ప్రమాణాల ఆధారంగా గ్రామంలో స్వచ్ఛతను అంచనా సర్వే చేయడం లో భాగంగా తడి చెత్త పొడి చెత్త సేకరణ, మంచినీటి సరఫరా, స్ట్రీట్ లైట్ లో ఏర్పాటు వంటి అంశాలను పరిశీలించి గ్రామంలో అంగన్వాడి కేంద్రాలు, పాఠశాల ప్రాంగణం, హెల్త్ సబ్ సెంటర్, మురికి కాలువలు, సిగ్రిగేషన్ షెడ్ లను పరిశీలించడం జరిగింది. ఈకార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలకు, పాఠశాల ఉపాధ్యాయులకు, వైద్య సిబ్బందికి, గ్రామ ప్రజలకు వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. బృంద సభ్యులతో పాటు ఎంపీడీఓ ఎన్ చంద్రశేఖర్ , ఎంపీవో ఆర్ లింగప్ప, ఏపీవో పి సుధాకర్, పంచాయతీ కార్యదర్శి జి రేణుకా, గణేష్, రాములు, జనార్ధన్, నాగరాజు, స్వరూప, అనిత, ఈజీఎస్ టి ఏ జ్యోతి, ఫ్యామిలీ ఎఫ్ ఏ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు

# ముస్లిం సోదరుల ఐక్యతకు వనభోజనాల వేదిక



పెద్దపల్లి జిల్లా జూలై 19(వుదయం ప్రతినిధి): కాల్వ శ్రీరాంపూర్లో ముస్లిం సోదరులు మతసామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా వనభోజనాల కార్యక్రమాన్ని ఈ దినం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగానికి చెందిన నాయకుడు ఎండి మునీర్ తన కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలిసి పాల్గొన్నారు.పచ్చటి ప్రకృతిలో నిర్వహించిన ఈ వనభోజనం అల్లా ప్రేమకు ప్రతిరూపంగా సాగింది. కేవలం వినోదానికి పరిమితం కాకుండా, పరస్పర అనుబంధాన్ని బలోపేతం చేసే వేదికగా నిలిచింది. సామూహిక ప్రార్థనలు, సాంప్రదాయ వంటలతో భోజనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈద్ పర్వదినాన అనంతరం మతసౌభ్రాతృత్వాన్ని బలపరచేలా ఇలాంటి కార్యక్రమాలు అవసరమని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. పూర్వీకుల సంప్రదాయాలను నిలబెట్టుకుంటూ, కుటుంబాల మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. వనభోజనంలో మౌలవీలు, ముస్లిం మేధావులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మతపరమైన ఐక్యతకు ఈ వేదిక నిదర్శనంగా నిలిచిందని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.మౌలవి మహ్మద్ సయ్యద్ ఖురేషీ మాట్లాడుతూ, "విభిన్న మతాల మధ్య సఖ్యత పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరం. మానవతా విలువలకు ఇది నిదర్శనంగా నిలుస్తోంది," అని తెలిపారు.చివరిగా పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తూ, ఈ కార్యక్రమాన్ని ప్రతివర్షం కొనసాగించాలన్న సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో కృష్ణయ్య



ఊర్కొండ జూలై 19(వుదయం ప్రతినిధి): ఈరోజు రేవల్లి గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులను కలిసి వారు చేపట్టిన నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. ఇప్పటికే ప్రారంభించిన అన్ని ఇండ్ల పనులను వేగవంతం చేసి బేస్మెంట్ లెవెల్ పూర్తి కాగానే పంచాయతీ కార్యదర్శి ఫోటో కాప్చర్ చేయించుకొన్నట్లయితే మొదటి విడత రూ. 1,00,000/- లు లబ్ధిదారుల ఖాతాకే నేరుగా జమచేయబడతాయని మరొక్కసారి లబ్ధిదారులకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం గ్రామంలోని నర్సరీని సందర్శించి వనమహోత్సవ లక్ష్యానికి అనుగుణంగా ఎక్కువ మంది కూలీలను పనిలో పెట్టి త్వరగా గుంతలు తీయడం, మొక్కలు నాటించడం పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్శనలో భాగంగా శ్రీమతి రోజా, టి. ఏ., శ్రీ సురేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలి

.. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు





నిజాంసాగర్, జుల్కె 19 (వుదయం ప్రతినిధి): వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి, ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. 2025 కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు పెద్ద కొడప్గల్ మండలం జగన్నాథపల్లి గ్రామంలో అటవీశాఖ అధికారులు నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు స్థానిక నాయకులు మరియు అధికారులతో కలిసి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గారు సూచించారు.

# ఆషాడ మాసంలో ముఖ్యమైన పండుగ బోనాలు

అక్షర ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ యు.మహేందర్

అలంపూర్ జూలై 19 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలో అక్షర ఉన్నత పాఠశాలలో ఘనంగా బోనాలు వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి, బోనం కుండలను నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా వెళ్లి, అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అక్షర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఈ పండుగను ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.సాంప్రదాయ నృత్యాలు చేసి, అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ. ఈ పండుగను తెలంగాణ ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. గ్రామ దేవతలను పూజిస్తూ, తమ గ్రామాలను, పంటలను కాపాడమని వేడుకుంటారని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ పండుగను హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల్లో రాష్ట్రంలోని ప్రాంతాల్లో పండుగను ఘనంగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగితాల నారాయణ స్కూల్ లో వనమహోత్సవం



జగిత్యాల జులై 19( వుదయం విలేకరి ) జగిత్యాల పట్టణంలోని, అరవింద్ నగర్ లో - నారాయణ ఈ'టెక్నో పాఠశాలలో, మొక్కలు నాటే కార్యక్రమాన్ని పాఠశాలఏ.జి.యం చైతన్య రావు , ఆర్ ఐ సత్యం రావు ప్రారంభించారు. ఆర్.ఐ. సత్యంరావు మాట్లాడుతూ, మొక్కల పెంపకం, చెట్లు వలన ఉపయోగాలు, మొక్కలు మానవ మనుగడకు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రతి-ఒక్కరు ఒక మొక్క ను పెంచి, దాని బాగోగులు చూస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ మనోజ్ వైస్ ప్రిన్సిపాల్ సంధ్య, కవిత, నరేందర్, టీచర్లు, పోషకులు, మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు

# నవభారత్ హైస్కూల్ నందు అంగరంగ వైభవంగా బోనాలు సంబరాలు



అలంపూర్ జూలై 19 (వుదయం ప్రతినిధి) ఐజ మండల పరిధిలోని నవభారత్ హై స్కూల్ నందు శనివారం అంగ రంగ వైభవంగా బోనాలు సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఇందులో భాగంగా స్కూల్ కరెస్పాండెంట్, హెడ్మాస్టర్ మాట్లాడుతూ బోనాలు తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే ఒక హిందూ పండుగ. ఇది ప్రధానంగా ఆషాడ మాసంలో జరుపుకుంటారు. ఈ పండుగలో అమ్మవారికి నైవేద్యంగా "బోనం" అనే నైవేద్యాన్ని సమర్పిస్తారు. బోనం అంటే తెలుగులో భోజనం అని అర్థం. ఈ పండుగను మహంకాళి అమ్మవారికి అంకితం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్, హెడ్మాస్టర్ డి ఛాయాదేవి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇసుక డంపులను బుక్కేసిన ఇసుక బకాసురులు.



తిరుమలాయపాలెం మండలం.జూలై 19(వుదయం ప్రతినిధి): ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని ముజాహిదీపురం గ్రామ శివారులో రెండు ఇసుక డంపులను బుక్కేసిన ఇసుక బకాసురులు. ఇట్టి విషయమై వివరాల్లోకెళ్తేమంగళవారం రోజున తిరుమలాయపాలెం మండలం ముజాహిద్ పురం గ్రామ శివారులో అక్రమంగా ఏర్పాటుచేసిన రెండు ఇసుక డంపులను పోలీస్ , రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో రెండు ఇసుక డంపులు ఒక డంపులో 10 ట్రిప్పులు మరో డంపులో 20 ట్రిప్పులు ఇసుక రెండు కలిపి సుమారు 30 ట్రిప్పుల ఇసుకను సీజ్ చేయడం జరిగింది. అట్టి ఇసుకను శనివారం రోజున రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో బహిరంగంగా వేలం నిర్వహించవలసి ఉంది. కానీ ఆ ప్రాంతాలకి చెందిన ఇసుక బకాసురులు గుర్తు తెలియని వారు శుక్రవారం రాత్రే గుట్టుచప్పుడు కాకుండా అట్టి ఇసుక డంపులను అక్కడినుండి అక్రమంగా బుక్కేశారు తీరా చూస్తే ఆ డంపులవద్ద ప్రస్తుతం అట్టి రెండు డంపులలో కలిపి సుమారు 5 ట్రిప్పుల ఇసుక మాత్రమే ఉంది. అట్టి ఇసుకను దొంగిలించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన అగంతకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్. తెలిపారు.

# విద్యార్థినులకు శుభ్రమైన సురక్షితమైన వాతావరణం కల్పించే చర్యలు



జయశంకర్ భూపాలపల్లి జులై 19(వుదయం ప్రతినిధి) విద్యార్థినులకు శుభ్రమైన సురక్షితమైన వాతావరణం కల్పించే చర్యలు చేపడుతున్నట్లు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మహాదేవపూర్ మండలంలోని ప్రభుత్వ బాలికల జెడ్పీ హైస్కూల్ (గర్ల్స్) లో శానిటరీ వెండింగ్ మెషిన్ మరియు ఇన్సినరేటర్ను పైలట్ ప్రాజెక్ట్గా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.బాలికల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని సబ్ కలెక్టర్ తెలిపారు. విద్యార్థినుల అవసరాలను గుర్తించి, వారికి శుభ్రమైన మరియు సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు ఈ చర్యలు తీసుకున్నామని తెలిపారు. విద్యార్థినుల ఆరోగ్యం మరియు శుభ్రతకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

# విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

కాంగ్రెస్ నాయకులు లచ్చిరాం నాయక్



వెల్దండ జూలై 19 (వు దయం ప్రతినిధి) విద్యార్థులు లక్ష్యంతో తో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కాంగ్రెస్ నాయకులు లచ్చిరాం నాయక్ అన్నారు.

శనివారం మండల పరిధిలోని గాను గట్టు తండాలో విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు లచ్చి రామ్ నాయక్ పుస్తకాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యా యులు రజినీకాంత్ కార్యదర్శి మాధవి నాయ కులు చిన్నా నాయక్ లక్ పతి నాయక్ రాజు నాయక్ బాలు నాయక్ వెంకయ్య నాయక్ రాము నాయక్ లచ్చి రామ్ నాయక్తదితరులు పాల్గొన్నారు.